ప్రజాశక్తి

గురువారం 10 అక్టోబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న రమాదేవి

లౌకికతత్వ పరిరక్షణే నిజమైన నివాళి

'ఏచూరి' సంతాపసభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

4లో

మాగుంట పార్వతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి

మాగుంట పార్వతమ్మకు ఘన నివాళి

8లో

కుంటి సాకులతో

మున్సిపల్ కార్మికుల తొలగింపు.!

- మూడు దశాబ్ధాలుగా పనిచేస్తున్నా.. పరిగణలోకి తీసుకోని అధికారులు
- టిడిపి నేతల ప్రోద్బలంతోనే.!

ప్రజాశక్తి-మార్కాపురం

ఇటీవల అధికారంలోకి వచ్చిన టిడిపి నేతలు కుంటి సాకులతో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఆప్కాస్‌లోని సిబ్బందిని తొలగించే పనిలో పడ్డారు. ఈ విధంగా ఖాళీ అయిన పోస్టుల్లో అధికార పార్టీ అనుకూలమైన వ్యక్తులకు అవకాశం ఇస్తూ... ఆర్థికంగా లబ్ధి పొందే ఆలోచనతో నేతలున్నట్లు ప్రచారం జరుగుతోంది. మార్కాపురం మున్సిపాలిటీలోనూ అదే జరిగింది. ఇంజనీరింగ్ విభాగంలో మూడు దశాబ్ధాలుగా పనిచేస్తున్న వారిని సైతం తొలగించేందుకు రంగం సిద్ధమైంది.!

ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మార్కాపురం మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగం కీలకం. విద్యుత్, తాగునీటి సరఫరా, ఇతర మరమ్మతుల్లో ఇంజనీరింగ్ సిబ్బంది లేనిదే పని జరగదు. పైన పేర్కొన్న రంగాల్లో మూడు దశాబ్ధాలుగా అనుభవం కలిగిన కార్మికులను అకారణంగా తొలగించేందుకు కుట్ర జరుగుతోంది. ఇంజనీరింగ్ విభాగంలో 92 మంది కార్మికులు ఉన్నారు. ఆప్కాస్‌లో 20 మంది ఉన్నారు. ఆ ఇరవై మందిని తొలగించేందుకు అధికార పార్టీ నేతలు మున్సిపల్ అధికారులపై ఒత్తిడి పెంచారు. వారంతా 30 ఏళ్లగా కొనసాగుతున్నారు. ఎన్నికలు ఎన్ని వచ్చినా...వారంతా విధుల్లో మాత్రమే నిమగ్నమయ్యారు. కానీ వారికి ఓ రాజకీయ పార్టీ ముద్ర వేస్తున్నారు. పాలకులు మారుతున్నా... వారంతా ఎప్పటినుంచో విధుల్లో కొనసాగుతున్నారు. ప్రస్తుత టిడిపి ప్రభుత్వంలో మాత్రం ఇబ్బందులు పడుతున్నారు. విధులకు రావొద్దని అధికారులే హుకుం జారీ చేయడం విడ్డూరంగా ఉంది. విధుల్లో మీ పనితీరు బాగోలేదని కార్మికులపై నింద మోపడం ఎంత వరకు సమంజసమని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పారదర్శకంగా ఇసుక సరఫరా

- అందుబాటులో ఇసుకను తీసుకొచ్చేందుకు చర్యలు
- 285 వాగులు, వంకలు గుర్తింపు
- ఈ నెల 15 నుంచి ఇసుక సరఫరాకు కృషి
- ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ తమీమ్‌అన్సారియా వెల్లడి

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజలకు ఉచిత ఇసుకను పారదర్శకంగా సరఫరా చేయడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని, జిల్లా ప్రజలకు ఇసుకను అందుబాటులో తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుదవారం ఒంగోలు కలెక్టరేట్‌లో జిల్లాలో ఇసుక లభ్యత, సరఫరా, మద్యం పాలసీపై కలెక్టర్ జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణలతో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జులై 8 నుండి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో జులై 8వ తేదీ నుండి 62,291 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచిత ఇసుక పాలసీలో ప్రజలకు పంపిణీ చేశామన్నారు. నేటికి జిల్లాలో ఇసుక స్టాక్ పాయింట్స్ లేవని, అవసరమైన ఇసుకను నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాల్లోని ఇసుక స్టాక్ పాయింట్స్ నుండి సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో స్థానిక అవసరాల కోసం మొత్తం 285 వాగులు మరియు వంకలను గుర్తించామని, వాటి నుంచి సమీపంలోని గ్రామాల ప్రజలు తమ సొంత గహనిర్మాణాల అవసరాలకు వాడుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. చట్టబద్ధమైన అనుమతులు పొంది పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు సంబంధిత వ్యక్తులు జిల్లా స్థాయి ఇసుక కమిటీకి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అనుమతి ఇస్తామన్నారు. రానున్న రోజుల్లో అనుమతి ఇచ్చిన పట్టా భూముల ఇసుక రీచ్‌ల నుండి ఇసుక రవాణా చేసుకోవచ్చునన్నారు. ఏపి శాండ్ పోర్టల్‌లో ఇసుక బుక్ చేసుకున్న వారు సొంత వాహనం ద్వారా ఇసుక తీసుకెళ్లవచ్చని, రవాణా సౌకర్యం ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో ఈనెల నుంచి 2025 మార్చి వరకు 4.36 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరమని అంచనా వేశామన్నారు. ప్రకాశం జిల్లాకు దగ్గరలోని నెల్లూరు జిల్లా కరేడు, దప్పలంపాడు రెండు డిస్టిలేషన్ పాయింట్ నుంచి 2,26,108 మెట్రిక్ టన్నుల ఇసుక ఈ నెల 15 నుంచి జిల్లాలో అందుబాటులోకి రానుందన్నారు. కడప జిల్లాలో ఈ నెల 15 నుంచి 10 ఇసుక రీచ్‌లు ప్రారంభం కానున్న నేపథ్యంలో అక్కడ నుంచి జిల్లాకు 6,93,750 మెట్రిక్ టన్నుల ఇసుక ప్రజలకు అందుబాటులోకి రానుందన్నారు. ఇప్పటి వరకు 10,287 ఆర్డర్లు బుక్ అయింనట్లు కలెక్టర్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకున్నామని, ఇప్పటి వరకు 32 కేసులు నమోదు, రూ.8.78 లక్షల పెనాల్టీ విధించామన్నారు. ఇసుక కార్యకలాపాలకు సంబంధించి పిర్యాదు చేసుకునేందుకు వినియోగదారులకు 6281799518 ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్ ఏర్పాట చేశామన్నారు. ఫిర్యాదులపై వెంటనే పరిష్కారం చూపుతామన్నారు. ఇసుకను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ▶ 2లో

- పొదిలికి రైలొచ్చింది..

నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా పొదిలిలో పూర్తయిన రైల్వే ట్రాక్ లైన్‌పై బుధవారం రైల్వే శాఖ అధికారులు ఓ రైలును నడిపి ట్రయల్ రన్ నిర్వహించారు. ఇటీవల దర్శిలో పూర్తయిన ఇదే రైల్వే లైన్లో కూడా ట్రయల్ రన్ చేపట్టారు. ఈ రైల్వే లైన్ మార్గం కోసం ప్రస్తుతం కనిగిరి ప్రాంతంలో రైల్వే ట్రాక్ నిర్మాణం చేస్తున్నారు. ఇది నడికుడి, పిడుగురాళ్ల , శావల్యాపురం, వినుకొండ, దర్శి గుండ్లకమ్మ, పొదిలి, కనిగిరి, పామూరు, వింజమూరు, ఆత్మకూరు మీదుగా... గూడూరు-రేణిగుంట సెక్షన్ వద్ద వెంకటగిరిని కలుపుతుంది.

సిఎం చంద్రబాబు సమక్షంలో

'ముత్తుముల' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గిద్దలూరు

ఉండవల్లిలోని సిఎం నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పుట్టినరోజు కావటంతో చంద్రబాబు ఆయనకు స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవి, కొల్లు రవీంద్ర, పొంగూరు నారాయణ, అనగాని సత్యప్రసాద్, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొని.. ముత్తుములకు శుభాకాంక్షలు తెలిపారు.

ముత్తుములకు స్వీట్ తినిపిస్తున్న చంద్రబాబు

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి -సిఎస్ పురంరూరల్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఖాదర్‌బి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఒ తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి- దొనకొండ : కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్నటైప్-3, టైప్-4 బోధనేతర సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంఇఒ-2 షేక్ అమీర్ తెలిపారు. కెజీబివి టైప్-2 లో హెడ్‌కుక్-1, అసిస్టెంట్ కుక్-3, కెజిబిబి టైఫ్-4లో హెడ్ కుక్-1, అసిస్టెంట్ కుక్-1, కాపలాదారు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 15లోపు మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలన్నారు.

చేగువేరాకు ఘన నివాళి

ప్రజాశక్తి-దర్శి

లౌకికత్వాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కెవి.పిచ్చయ్య పిలుపు నిచ్చారు. చేగువేరా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డివైఎఫ్ఐ మాజీ నాయకుడు ఉప్పు నారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవి.పిచ్చయ్య మాట్లాడుతూ చేగువేరా ఒక ప్రాంతానికో, ఒక దేశానికో పరిమితమైన వ్యక్తి కాదని, యావత్ ప్రపంచానికి కొత్త శక్తినిచ్చిన నేత అని కొనియాడారు. ప్రపంచంలో ఎవరికి, ఎప్పుడు, ఎక్కడ ఏ అన్యాయం జరిగినా చేగువేరా స్పందించినట్లు తెలిపారు. యువతకు దిశా-నిర్దేశం చేసి ఆచరించి చూపించిన మార్గదర్శి అని గుర్తు చేశారు. వైద్య విద్యార్థిగా ఉన్నప్పుడే లాటిన్ అమెరికా మొత్తం పర్యటించాలని చేగువేరాకు కోరిక కలిగినట్లు తెలిపారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

స్నేహితుడు ఆల్బర్టో గ్రనడోతో కలిసి తన పాత మోటారు సైకిలుపై లాటిన్ అమెరికా మొత్తం చుట్టి రావాలనుకున్నాడు. ఆ ప్రయాణమే తన జీవితాన్ని మార్చేస్తుందని చేగేవేరా కనీసం ఊహించలేదని తెలిపారు. ఆ ప్రయాణం ప్రారంభించాక మధ్యలో చేగువేరాకు అనేక అనుభవాలు ఎదురైనట్లు తెలిపారు. వలస సామ్రాజ్యవాదుల పాలనలో మగ్గిపోతూ కనీస అవసరాలైన తిండి, గూడు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు, బానిస బతుకులు, సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న కోట్లాది ప్రజల బాధలు, ఆకలిచావులను చేగువేరా కళ్లారా చూశారన్నారు. అప్పుడే లాటిన్ అమెరికాలోని బానిసల జీవితాలలో వెలుగులు నింపాలని నిర్ణయిం చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఆర్.ఝాన్సీపాల్, నాయకులు కంట వెంకట్రావు, కళ్యాణ్, డివైఎఫ్ఐ మాజీ నాయకుడు ఉప్పు నారాయణ,.ఆదినారాయణ పాల్గొన్నారు.

భైరవకోనలో దద్దాల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - సిఎస్ పురంరూరల్

ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోనను వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా త్రిముఖ దుర్గదేవి అమ్మవారిని సరస్వతీ దేవి రూపంలో అలంకరించి కుంకుమ పూజ, హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, ఎంపిటిసి భైరెడ్డి తిరుపతి రెడ్డి, ముడుమాల నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న దద్దాల నారాయణ

ఇంద్ర బస్సులు ప్రారంభం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి ఆర్‌డిసి డిపోకు నూతనంగా మంజూరైన రెండు ఇంద్ర బస్సులను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన బస్సును స్వయంగా నడిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ పొదిలి ప్రాంత ప్రజలు ఇంద్ర బస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో డిఎం సుందరరావు, ఆర్‌టిసి సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇసుక సరఫరా

(మొదటిపేజీ తరువాయి)

అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఇసుక కోసం ప్రజలు దళారులను ఆశ్రయించవద్దని, ఎపి శాండ్ పోర్టల్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

171 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త మద్యం పాలసీలో భాగంగా ప్రకాశం జిల్లాలో జిల్లాలో 171 మద్యం దుకాణాలకు ఈనెల 1వ తేదీ గజిట్ నోటిఫికేషన్ ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. విధి విధానాలను అనుసరించి ఒక వ్యక్తి ఎక్కడ నుంచి, ఎన్ని దరఖాస్తులైనా చేయవచ్చన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 16 నుండి 2026 సెప్టెంబర్ 30 వరకు రెండు సంవత్సరాల కాలపరిమితితో లైసెన్సు ఇస్తామన్నారు. జిల్లాలో 171 దుకాణాల్లో గీత కార్మికుల కోసం 17 దుకాణాలు కేటాయించవలసి ఉందని, వాటికి ప్రత్యేకంగా మార్గదర్శకాలు రావాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 1685 దరఖాస్తు వచ్చాయని, సవరించిన ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 11 సాయంత్రం 7 గంటల వరకు దరఖాస్తుల స్వీకరిస్తామన్నారు. ఈనెల 14వ తేదీన డ్రా తీస్తామని అందులో గెలుపొందిన వారు ఈ నెల 16 నుండి నుండి మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేసుకొని వ్యాపారాన్ని కొనసాగించవచ్చని తెలిపారు.

ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌పై నిఘా

అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారు, ఇసుకను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ తెలిపారు. ఇప్పటివరకు 70 కేసులను బుక్ చేశామని, ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక పాలసీని పటిష్టంగా అమలు జరిగేలా క్షేత్ర స్థాయిలో టీంలను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే సంబంధిత వాహనాలను సీజ్ చేయడం, అరెస్ట్ చేయడం, మరలా పట్టుబడితే వారిపై పీడీ యాక్ట్ పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌పి వివరించారు. సమావేశంలో ఏఎస్‌పి కె.నాగేశ్వరరావు, జెసి ఆర్.గోపాలకృష్ణ, ఎక్సైజ్ ఇఎస్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

OS No : 11/2021

Between:-

గుండారెడ్డి వెంకటలక్ష్మి
W/o నాగిరెడ్డి. సమతా నగర్, ఒంగోలు ..పిటిషనర్

వర్సెస్

G.బేబి సరోజిని W/o రామయ్య, ఇందుర్తినగర్,
కొత్త పట్నం బస్టాండ్ రోడ్డు,ఒంగోలు...రెస్పాండెంట్

పై నెంబరు దావా యందు కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక మీకు నోటీసు జారీ నిమిత్తం కోర్టు వారు తేది 12-10-2024కి వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజున మీరు స్వయంగా గానీ, మీ లాయరు గారి ద్వారా గాని ఉదయం 10:30 గం. హజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
P.V.రాఘవరావు
B. బాలాజీ సింగ్
న్యాయవాదులు ఒంగోలు
ప్రకాశంజిల్లా

మహారాజశ్రీ తెనాలి అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Debtor I.P.No.16/2023

బిట్వీన్
ఇంటూరి జయ భారతి ...పిటీషినర్

మరియు

నార్ల అనిత కుమారి మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్

టు:
2nd Respondent: Amire Sangeetha Rao S/o Basavaiah, R/o Panchalavaram Village, Amarthaluru Mandalam, Bapatla Distrcit.
7th Respondent: Panditi Sukumar, S/o Not Known, R/o Nirmala Convent Road, 3rd Line, Viswanadhapuram, Podili Municipality, Prakasam District.

పై నెంబరు పిటిషన్‌లో మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పై పిటిషన్‌లో నోటీసులు జారీ చేసిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నం దున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ పిటిషన్‌ను ది.17-10-2024వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరుపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా:17-10-2024

వెలినేని రాఘవయ్య,
అనంతగిరి నాగవిజయ కుమార్,
పిటిషనర్ తరుపు అడ్వకేట్స్,
తెనాలి, గుంటూరు జిల్లా.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:555/2022

ఆరవీటి భాస్కరరావు ..... వాది

వర్సెస్

సూర్య రవిప్రసాద్ ..... ప్రతివాది

టు,
సూర్య రవిప్రసాద్, తండ్రి: నారాయణ
రన్నింగ్: ఆనంద్ స్టూడియో, కృష్ణా థియేటర్ దగ్గర
గిద్దలూరు టౌన్ అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను వాది, ప్రతివాదిపై ప్రామిసరీ నోటు బాకీ నిమిత్తం దాఖలు చేయగా, ఎన్ని పర్యాయములు సమన్లు జారీ చేసిననూ నీకు ముట్టని కారణం చేత కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేదీ: 25-10-2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయము గా కానీ, మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందున కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 25-10-2024

గెల్లి చౌడేశ్వరరావు
అడ్వకేట్, మార్కాపురం.

వేలం ప్రకటన

మహారాజ శ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP 3/2023
in
OS.52/2017

Between :-
ఇంటూరి శ్రీనివాసరావు ..... DHR

V/s

మున్నంగి వీరయ్య చౌదరి ...JDR

పై నెంబరు EPలోని jDR వద్ద నుండి రావలసిన డిక్రి బాకిని రాబట్టు కొను నిమిత్తం EP షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని, మహారాజ శ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ది:17-10-2024వ తేదీన ఉదయం. 10:30 నిమిషముల నుండి సాయంత్రం 5గంటలలోగా బహిరంగ వేలము వేయుదురు. వేలం నందు పాల్గొన దలచిన వారు పై తెల్పిన తేదీన పై కోర్టు నందు హాజరు అయి షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును అని ఇందుమూలంగా తెలియజేయమైనది.

షెడ్యూలు

Bapatla (Dist)-old prakasam (Dist) parchur SRO, parchur Mandal - Ramana yapalem village - S.No. 587/2-AnExtent of Ac. 1-72 Cents bounded by
East: Land of Nuvvala Jayamma.
South : Land of Munnangi Satyanarayana and others.
West: Land of Kommarneni Sarojini.
North : Land of Munnangi bangaru Babu
DHR Valur. Re 5,00,000/-
Amin Value Rs 12,00,000/-
SRO Value Re 5,67,600/-
వేలంతేది :- **17-10-2024**
ఫర్దర్ హియరింగ్ : **24-10-2024**

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
DHR తరపు అడ్వకేట్
పర్చూరు
Cell No: 9440638201

In the court of the principal civil judge (Junior division) Bapatla.

O. S. No:155/2019
E.P. No:38/2020.

Between :
Maruprolu Yedukondalareddy
S/o Peda Ratna Reddy,
R/o/ Maruproluvaripalem,Bapatla .. DHR.

and

Kummari Srinivasareddy ..... JDR.

To
JDR)
Kummari Srinivasareddy,
S/o China Srinivasareddi,
R/o besideTravvakalva,23rd Ward,
Munnamvaripalem, Bapatla. Town,

Please teke Notice of JDR Rule 64 Immovable Property Notice that E. P.was Stands Posted to16-10-2024. In case of your failure to appear before the Court at10:30am on16-10-2024 in person or throuth advocate, otherwise matter will be decided expartly.by order of the cort.

N.Subbarao,Advocate,
Bapatla.
Cell : 9866331763.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 447/2024
ఓ.ఎస్. 40/2023

గంగిరెడ్డి ఓబులమ్మ .... పిటీషనరు/వాది

వర్సెస్

ముతకపల్లె సంజీవరెడ్డి ...రెస్పాండెంట్/ప్రతివాది
ముతకపల్లె హనుమారెడ్డి..... రెస్పాండెంట్/ప్రపోజ్డ్ **ప్రతివాది**

టు,
ముతకపల్లె హనుమారెడ్డి, తండ్రి: లేట్ సుబ్బారెడ్డి
జంగంగుంట్ల గ్రామం, కంభం మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది గారిపై వాది స్పెసిఫిక్ ఫ్రపార్మెన్స్ దావా వేయగా, తరువాత కాలంలో దావా పెండింగ్‌లో ఉండగా దావాకు సంబంధించిన షెడ్యూలు ఆస్తిని నీకు రిజిష్టర్ చేసియున్నాడు. వాది నీపై రెండవ ప్రతివాదిని చేర్చుటకు పైన కనబర్చిన ఐ.ఎ.వేయడం జరిగింది. కనుక నీకు సమన్లు ముట్టని కారణం చేత పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేదీ: 21-10-2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై నీ ఆక్షేపణలను పై కోర్టులో తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

గెల్లి చౌడేశ్వరరావు
న్యాయవాది, మార్కాపురం

జనరల్ నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఎస్.ఓ.పి.నెం:10/2024

మెట్టు సుబ్బలక్ష్మమ్మ ...... పిటీషనర్

వర్సెస్

నిల్ .... రెస్పాండెంట్

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పై నెంబరు ఎస్.ఓ.పి. లోని పిటీషనరు అత్త అయిన మెట్టు తిరుపతమ్మ, తర్లుపాడు సబ్-పోస్ట్ ఆఫీసు నందు 11-02-2016వ తేదీన ఒక్కొక్కటి రూ. 5,000/- చొప్పున 30 కిసాన్ వికాస్ పత్రములు కొనుగోలు చేసియున్నది. దర్మిలా 30-11-2022వ తేదీన అకస్మాత్తుగా మరణించినది. సదరు కిసాన్ వికాస్ పత్రములకు మెచ్యూరిటీ పిరియడ్ దాటిపోయినది. సదరు కిసాన్ వికాస్ పత్రముల తాలూకు మొత్తం రూ. 3,00,000/-లను పిటీషనరు తీసుకొనుటకు, సక్సేషన్ సర్టిఫికెట్ కొరకు పై కోర్టులో, పై నెంబరు ఎస్.ఓ.పి.ని దాఖలు చేసియున్నది. ఇందు విషయమై ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నయెడల 29-10-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై తెలియజేసుకొన వలసినది. లేని యెడల ఎస్.ఓ.పి.ని పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 29-10-2024

మార్కాపురం

ఎం.సత్యనారాయణ
పిటీషనర్ తరపు అడ్వకేట్
మార్కాపురం,
సెల్: 6301446609.

ఎరువులు అందుబాటులో ఉంచాలి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

సూపర్ చెక్ తనిఖీల్లో భాగంగా పంటల పరిశీలన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మండలంలోని పేర్నమిట్ట గ్రామంలో సూపర్ చెక్ తనిఖీల్లో భాగంగా ఈ-పంట నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఈ-పంట నమోదు సక్రమంగా చేశారా? లేదా అని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం రైతులు వద్దకు వెళ్లి సక్రమంగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని, వినూత్న సాగు విధానాలను చేరువ చేసే దిశగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ సబ్సిడీపై శనగ విత్తనాలు అందుబాటులోకి రానున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్ బాబు, సంతనూతలపాడు తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, మండల వ్యవసాయ అధికారిణి పి.పావని, పశువైద్యాధికారి చిరంజీవి, ఉద్యాన శాఖ అధికారిణి ప్రత్యూష, పేర్నమిట్ట గ్రామ రెవెన్యూ అధికారి రవికుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి కె.వి సుబ్బారెడ్డి, ఎంపీఈవో జానకి మరియు రైతులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

అగ్రి టెస్టింగ్ ల్యాబ్ పరిశీలన

అనంతరం కలెక్టర్ సంతనూతలపాడులోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్ పరిశీలించారు. ఈ ల్యాబ్‌లో విత్తనాలు, ఎరువుల నమూనాలను నాణ్యతను పరిశీలించారు. కలెక్టర్ ల్యాబ్‌ను సందర్శించి వచ్చిన విత్తన నమూనాలను వాటికి సంబంధించిన భౌతిక స్వచ్ఛత, తేమ శాతం, మొలక శాతం ఎలా పరీక్ష చేస్తారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్‌లోని పరికరాల పనితీరును కూడా పరిశీలించారు. ఎరువుల నమూనాలను పూర్తిస్థాయిలో నాణ్యత పరీక్షలు చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

నన్నూరి రమణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పిస్తున్న దామచర్ల సత్య

పలువురికి దామచర్ల సత్య నివాళి

ప్రజాశక్తి-కొండపి

కొండేపి మండలం వెన్నూరు గ్రామంలోని పోకూరి లక్ష్మీనరసింహ దశదిన కార్యక్రమంలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని నివాళులర్పించారు. అదే విధంగా కొండపి మండల కేంద్రంలోని టిడిపి నాయకులు నన్నూరి సుబ్బరామయ్య మాతృమూర్తి కీ. శే. నన్నూరి రమణమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని సత్య నివాళులర్పించారు. ఈయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, నారాయణస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు బి.యలమందనాయుడు, వసంతరావు, గుండపనేని రామూర్తినాయుడు, రమేష్, మండల యూత్ అధ్యక్షుడు కాలేషా, మండలంలోని టిడిపి నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మహిళలు ఆర్థికంగా ఎదగాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర అన్నారు. బుధవారం నాగులుప్పలపాడు వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘం అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులో ఉన్న సభ్యురాలు ప్రతి ఒక్కరు తీసుకునే లోన్‌లు వ్యక్తిగత అవసరాలకు కాకుండా చిన్న వ్యాపారాలుకు వినియోగించాలన్నారు. ప్రతి మహిళా ఒక వ్యాపార వేత్తగా తయారు కావాలని తెలిపారు. ప్రారంభించే యూనిట్లకు కనీసం ఒక లక్ష నుండి ఇరవై లక్షల వరకు లోన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు పౌష్టికాహారం కోసం న్యూట్రి గార్డెన్‌లు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ ఎం.విజయమ్మ, ఏపీఎం బి.నరేంద్ర కుమార్, స్త్రీనిధి మేనేజర్ ఎం.శ్రీనివాస రావు, సీసీలు రామకృష్ణ, రమణమ్మ, కవిత, అరుణ, అకౌంటెంట్ కోటేశ్వరి పాల్గొన్నారు.

కార్మికులను రెగ్యులర్ చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు

ప్రజాశక్తి-చీమకుర్తి

ఏపీఎండీసీలో గత ఇరవై ఏళ్ళుగా పనిచేస్తున్న గిరిజన ట్రైనీ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన రామతీర్థంలోని కార్మికులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005లో ఏపిఎండిసిలో ట్రైనీలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని గిరిజన కార్మికులను తీసుకున్నారన్నారు. అయితే వారిని 20 ఏళ్ళుగా రెగ్యులర్ చేయకుండా పని చేయించుకుంటున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. ఈ విషయమై గతంలో ముఖ్యమంత్రిని, కేంద్ర మంత్రులను, గిరిజన సంక్షేమశాఖా మంత్రిని, మైనింగ్ మంత్రిని సిఐటియు రాష్ట్ర నాయకత్వం అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వీరి కంటే వెనుక చేరిన అవుట్ సోర్సింగ్ వారికి ఎక్కువ వేతనాలు ఇస్తున్నారనీ, కనీసం వారితోపాటు రెగ్యులర్ చేసే వరకైనా ఇవ్వాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, కార్మికులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు

కేకు కట్ చేస్తున్న టిడిపి నాయకులు బోనేని వెంకటేశ్వర్లు

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం తాటి చెర్ల పంచాయతీ హసనాపురంలో టిడిపి మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాజుపాలెం సచివాలయం వద్ద టీడీపీ నాయకులు గోడి ఓబుల్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యేకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానులు, గ్రామస్తుల మధ్య భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో తోట వెంకటేశ్వర్లు, ట్రాక్టర్ వెంకటేశ్వర్లు, పుల్లయ్య, బత్తుల యల్లయ్య, పాల్వాది, వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ బొమ్మని శ్రీనివాసులు, నల్లబోతుల వెంకటస్వామి, తమ్మిశెట్టి ప్రసాదు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

గిద్దలూరు: ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని అన్నా క్యాంటీన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే సోదరుడు, టిడిపి నాయకుడు కృష్ణ కిషోర్ రెడ్డి కేక్ కట్ చేసి సిబ్బందికి, నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోపాలునిపల్లిలో చోరీ

రూ.3 లక్షల నగదు అపహరణ

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలంలోని గోపాలుని పల్లి గ్రామంలో వీరం రెడ్డి వాసుదేవ రెడ్డి ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత ఇంటి వెనక భాగం నుంచి లోపలికి ప్రవేశించిన దొంగలు బీరువాలోని రూ.3 లక్షల నగదును అపహరించారు. బుధవారం ఉదయం దొంగలు పడ్డారన్న విషయాన్ని గుర్తించి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం షాపులకు 209 దరఖాస్తులు

ప్రజాశక్తి-దర్శి

23 మద్యం షాపులకు బుధవారం సాయంత్రానికి 209 దరఖాస్తులు వచ్చినట్లు దర్శి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. దర్శి నియోజకవర్గంలో మొత్తం 23 షాపులు ఉండగా అత్యధికంగా దొనకొండ మండలానికి ఒక షాపుకు 12, ఒక షాపుకు 11 దరఖాస్తులు వచ్చాయన్నారు. దర్శి మండలంలో రూరల్ ఒక షాపుకు మూడు చొప్పున దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ గడువును 11వ తేదీ సాయంత్రం వరకు ప్రభుత్వం పొడిగించిందన్నారు. మద్యం టెండర్లలో పాల్గొనేవారు రెండు లక్షల రూపాయలు చొప్పున డిడి తీసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

బైక్‌ను ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

మృతి చెందిన సాయి క్రిష్ణ

గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని తిప్పాయపాలెం గ్రామం సమీపంలో అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై బుధవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరముల మేరకు.. కంభం పట్టణానికి ఇద్దరు యువకులు తమ ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పనుల నిమిత్తం కంభం పట్టణం నుండి మార్కాపురంకు బయలుదేరారు. తిప్పాయపాలెం సమీపంలో ఎదురుగా గుర్తుతెలియని వాహనం వేగంతో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న కొప్పుల వెంకట సాయి కృష్ణ (25), వెనుకాల కూర్చుని ఉన్న కృపాకర్ కింద పడిపోయారు. ఇద్దరు యువకులకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంకట సాయి కృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా కృపాకర్‌ను స్థానికులు, హైవే రేస్క్యూ సిబ్బంది 108 వాహనంలో కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతానికి తరలించారు. సమాచారం అందుకున్న మార్కాపురం గ్రామీణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మార్కాపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అంకమ్మరావు తెలిపారు.

రౌడీయిజం చేస్తే సహించం

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు

ఎస్పీ దామోదర్

జిల్లాలో రౌడీయిజం చేస్తే సహించేది లేదని రౌడీ మూకలకు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరికలు జారీ చేశారు. ఒంగోలు సీతారామపురానికి చెందిన పలువురిపై దాడిచేసిన సంఘటనలో హరీష్, జాన్సన్, అగస్టీన్ అనువారిపై ఒంగోలు ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో హత్యాయత్నం, వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో రౌడీ కార్యకలాపాలకు, నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీ షీటర్లపై నిరంతరం పోలీసు నిఘా ఉంటుందన్నారు.

పౌష్టికాహారం పంపిణి చేస్తున్న అధికారులు

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీడీవో జయమణి అన్నారు. శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం అమెరికా నుంచి సహృదయ ఫౌండేషన్ బిందు తాడివాక వారి ఆర్థిక సహకారంతో స్థానిక ఫ్రెండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పంతగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 40 మంది గర్భిణులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గర్భిణులు సమతుల పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. సహృదయ ఫౌండేషన్ గిరిజన కాలనీలకు చెందిన గర్భవతులకు పౌష్టికాహారం అందించడం పట్ల అభినందన తెలిపారు. సిడిపివో మల్లేశ్వరి, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యంపట్ల తగు సూచనలు, సలహాలు ఇవ్వగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ధీరేంద్రకుమార్, డాక్టర్ చైతన్యకష్ణ, డాక్టర్ వంశీధర్ గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్యలు, కడుపులో తిరుగుతున్న బేబీ ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సూపర్‌వైజర్ రిజ్వానా, గర్భిణులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లౌకికతత్వ పరిరక్షణే నిజమైన నివాళి

ఏచూరి సంతాపసభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి

ప్రజాశక్తి - బాపట్ల

భారతదేశంలో లౌకికతత్వ పరిరక్షణే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి అన్నారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో బుధవారం జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ఆమె మాట్లాడారు. దేశంలో ప్రస్తుతం బిజెపి అవలంబిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను, పార్టీలను కూడగట్టి లౌకిక పరిరక్షణకు పోరాటం చేయడంలో కీలకమైన పాత్ర పోషించిన ఏచూరి ప్రస్తుతం లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన చూపిన మార్గాన్ని రాబోయే కాలంలో వామపక్ష పార్టీలు, లౌకికవాదులు నడపడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. రాష్ట్రంలో అధికారం లక్ష్యంతో కుర్చీ కోసం సనాత ధర్మాన్ని ముందుకు తీసుకొస్తున్నారని అన్నారు. వీరికి రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టడంలేదని అన్నారు. రాష్ట్రంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంతో పాటు, వరదల వల్ల వేలాది మంది నష్టపోయారని అన్నారు. వాటి గురించి మాట్లాడకుండా ప్రజలను పక్కదోవ పట్టించటానికి సనాతధ ధర్మం పేరుతో బిజెపి కూటమి పార్టీలను వస్తువుగా వాడుకుంటుందని ఆరోపించారు.

ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రమాదేవి

మతోన్మాద శక్తులు అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టాలన్నారు. సభలో విశ్రాంతి ప్రొఫెసర్ విజయకుమార్ మాట్లాడుతూ ఏచూరి ఢిల్లీ జెఎన్‌యులో వేసిన విప్లవ బీజం నేటికీ ఆ సంస్థలో అభ్యుదయ భావాలతో విద్యార్థులు ముందుకు నడుస్తున్నారని అన్నారు. విద్యార్థి లోకంలో ప్రశ్నించే స్వభావాన్ని అలవర్చుటానికి అందరం కృషి చేయాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. విద్యార్థుల్లో లౌకిక తత్వాన్ని దేశ పురోగతిని అర్థమయ్యే పద్ధతిలో విద్యార్థులను చైతన్యం చేయాలని అన్నారు. ఆ విధంగా చేయటమే మనం అర్పించే నివాళి అన్నారు. న్యాయవాది జెడ్ బాషా మాట్లాడుతూ పాలస్తీనాపై దుర్మార్గంగా ఇజ్రాయిల్ దాడులు చేస్తూ ఉంటే భారతదేశంలో దానికి వ్యతిరేకంగా అనేక శక్తులను కూడగట్టి పాలస్తీనాకు సంఘీభావాన్ని కూడగట్టడంలో ఏచూరి ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. సుమారు 50వేల మందిపైగా పాలస్తీనాలో చిన్నారులు, మహిళలు చనిపోయారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాబోయే కాలంలో ప్రజలను కూడకట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. వైసిపి నాయకులు కర్లపాలెం కిషోర్ మాట్లాడుతూ భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ అందర్నీ నడుపుతుందని అన్నారు. దీంట్లో ఎవరికీ మినహాయింపు లేదని అన్నారు. ఆ పెట్టుబడుదారీ వ్యవస్థ కూలదోయాలనే సంకల్పంతో కామ్రేడ్ ఏచూరి పనిచేశారని అన్నారు. ఏచూరికి నివాళి ఏర్పించడం అంటే దేశంలో సమ సమాజ స్థాపనకు ఏచూరిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య సభకు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ మజుందార్, ఎన్ బాబురావు, జన విజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, వై భాస్కరరావు, కె రవికుమార్, సిపిఎం పట్టణ కార్యదర్శి బిటి రెడ్డి, లక్ష్మణ, కుమార్ పాల్గొన్నారు.

వికలాంగుడితో మాట్లాడుతున్న అశోక్ బాబు

కృత్రిమ కాలు ఏర్పాటుకు వితరణ

ప్రజాశక్తి - వేమూరు

అమత్తులూరు మండలం యలవర్రు గ్రామానికి చెందిన బెజ్జం పాలు కుమారుడు బెజ్జం విజయకుమార్ ఆరు నెలల క్రితం జరిగిన ప్రమాదంలో కుడి కాలు పోగొట్టుకుని ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క కాలుతో మంచాన ఉన్న కొడుకు అవస్థ చూడలేని అతని తండి పౌలు స్థానిక వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబును కలసి విషయం వివరించారు. చిన్న వయసులో కాలు పోగొట్టుకున్న విజయకుమార్‌ను చూసి చలించిపోయిన అశోక్ బాబు వెంటనే తన సోదరుడు అమ్మ కంటి వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ అమృతపాణి సలహా మేరా కృత్రిమ కాలును అమర్చేందుకు వైద్యునితో మాట్లాడి కృత్రిమ కాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. బాధితుడి ఖర్చుల నిమిత్తం రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎటువంటి సహాయక చర్యలు కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చి బాధితుడికి మనో ధైర్యం కల్పించారు.

ఆశ్రమానికి నగదు సహాయం అందజేస్తున్న దృశ్యం

అమ్మ ఆశ్రమ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - మార్టూరు

మండల కేంద్రం మార్టూరులో నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న అమ్మ అనాధ ఆశ్రమ నిర్మాణానికి రూ.25వేల నగదు విరాళం దాతలు బుధవారం అందజేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శి దంతనాల కనక రత్నాచారి పద్మావతి దంపతుల తమ కుమార్తె వైష్ణవి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు గుంటుపల్లి చందుకు నగదు సహాయం అందజేసి ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సుబ్రాహ్మణ, సంఘం నాయకులు మచ్చ శేషాచారి, కె వినయ్, ముత్యాలమ్మ పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన త్రిశక్తిపీఠం ఆలయ కమిటీ

త్రిశక్తి పీఠం ఆలయ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రేణింగవరం గ్రామంలోని త్రిశక్తి పీఠం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహింంరు. ఈ సందర్భంగా త్రిశక్తి పీఠం అమ్మవారి దేవాలయ నూతన ధర్మకర్తల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు బోరెడ్డి ఓబులురెడ్డి తెలిపారు. దేవాలయ ధర్మకర్తగా ఇదిగల అచ్చిరెడ్డి, ట్రెజరర్ శీలం ప్రసాదరెడ్డి, కార్యదర్శి అంబటి చెన్నప్పరెడ్డి, కార్యవర్గ సభ్యులు శివరాత్రి వెంకటస్వామి, కూనం సుబ్బారెడ్డి ఎంపికైనట్లు తెలిపారు.

సాంఘిక శాస్త్రంలో సిలబస్ తగ్గించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పదోతరగతి సాంఘిక శాస్త్రంలో సిలబస్ తగ్గించాలని కోరుతూ విజయవాడ లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో ఎపి సోషల్ స్టడీస్ టిచర్స్ ఫోరం ప్రతినిధులు వినతి పత్రాన్ని ఎస్సిఈఆర్టి డైరెక్టర్ ప్రతాప రెడ్డికి బుధవారం అందజేసినట్లు 2024 ఉత్తమ ఉపాధ్యాయ జాతీయ అవార్డు గ్రహీత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కునటి సురేష్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మారిన 10వ తరగతి సాంఘిక శాస్త్రం సిలబస్‌లో పాఠ్యాంశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ప్రతి 10 సెక్షన్లకు ఒకే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బోధించడం, 117 జిఒ వల్ల ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతులను హైస్కూల్లో కలపడం వల్ల 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఒక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బోధించడం పని భారం అవుతుందని అన్నారు. మారిన నూతన సిలబస్ ప్రకారం రోల్‌తో సంబంధం లేకుండా ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. మండలంలోని వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల సాంఘిక ఉపాధ్యాయులు, అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ మాట్లాడుతు విద్యార్థులు, ఉపాధ్యాయులకు భారంగా ఉన్న సిలబస్ తగ్గించాలని కోరారు. హిందీలో సిలబస్ తగ్గించిన విధంగా తగ్గించాలని, సీబీఎస్ఈ పాట్రన్‌లో ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాస్, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం ఆర్థిక కార్యదర్శి అన్నాజీ పాల్గొన్నారు.

రాష్ట్ర డైరెక్టర్ ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న ఎపిఎస్ఎస్టిఎఫ్ సభ్యులు

సమ్మేళనానికి హాజరైన కోలలపూడి పూర్వవిద్యార్థులు

కోలలపూడిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - మార్టూరు

మండలంలోని కోలలపూడి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల్లో 1987 -88 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 36ఏళ్ల అనంతరం పాఠశాల్లో సమావేశమై తమ గత అనుభవాలను, ప్రస్తుత పరిస్థితులను ఒకరి కొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులైన హనుమంతరావు, జగన్మోహనరావు, సుబ్బమ్మ, నరసమ్మను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు చాటుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం సతీష్ కుమార్, కందిమళ్ల రామకోటేశ్వరరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు దాసరి శ్రీనివాసరావు, వెంకట్రావు, మల్లికార్జున, సాంబశివరావు, హరిబాబు, భూలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

తల్లిదండ్రుల పేరుతో సేవల్లో సంతృప్తి

ప్రజాశక్తి - బాపట్ల

జన్మనిచ్చిన తల్లి స్మారకార్థం పేదలు, వృద్ధులకు చేసే సేవా కార్యక్రమాల్లోనే నిజమైన సంతృప్తి ఉందని మండలంలోని మచ్చావారి పాలెంకు చెందిన శాంతి సేవా సంఘం అధ్యక్షుడు పిట్టు సుబ్బారెడ్డి అన్నారు. గ్రామంలోని పేదలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు పేదరికంలో అనుభవించిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయదారుడుగా తాము ముందుకొచ్చి వృద్ధులు, పేదలు ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో తమ మాతృమూర్తి పేరుతో శాంతి సేవా సంఘాన్ని ఏర్పాటు చేసి మూడేళ్లుగా తమ వంతు సహాయంగా చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం చేసుకుని జీవనం సాగించే తాము తోటి వారికి సహాయ పడాలనే లక్ష్యంతో తమ కుటుంబ సభ్యులు పిట్టు రవివర్ధన్‌రెడ్డి కార్యదర్శిగా, గ్రామానికి చెందిన మచ్చా శ్రీనివాసరెడ్డి కోశాధికారిగా తాను అధ్యక్షుడిగా ట్రస్ట్ స్థాపించినట్లు తెలిపారు. మూడేళ్లుగా గ్రామంలో వృద్ధులు, అనాథలు, పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. విజయదశమి సందర్భంగా దుప్పట్లు, పండ్లు, పాలు, ఆహార పదార్థాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో తమ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్నారు. కార్యాక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రవివర్ధన్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న సుబ్బారెడ్డి

తహశీల్దారు వెంకటరత్నం బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఇంకొల్లు

నూతన తహశీల్దారుగా ఎస్ వెంకటరత్నం బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచే యాలని సూచించారు. కరల్ల పాలెం తహశీల్దారుగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఆయనకు గతంలో కారంచేడు, యద్దనపూడి మండలాల్లో తహశీల్దారుగా పనిచేసిన అనుభవం ఉంది. ఇప్పటివరకు తహశీల్దారుగా పనిచేసిన ప్రమీలారాణి నెల్లూరు జిల్లా జలదంకి బదిలీపై వెళ్లారు.

తహశీల్దారు వెంకటరత్నం

గుండెపోటుతో తహశీల్దార్ దాసు మృతి

ప్రజాశక్తి-అర్ధవీడు, యర్రగొండపాలెం

మార్కాపురం డివిజన్ పరిధిలోని అర్ధవీడు మండల తహశీల్దార్‌గా పని చేస్తున్న కుక్కమూడి దాసు (54) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన యర్రగొండపాలెంలో నివాసం ఉంటూ ప్రతిరోజూ అర్ధవీడు వెళ్లి విధులు నిర్వహిస్తుంటారు. ఇదే క్రమంలో యర్రగొండ పాలెం నుంచి విధులు నిర్వహించేందుకు కారులో అర్ధవీడు వెళుతుండగా మార్గ మధ్యలో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కారు డ్రైవర్ తేరుకొని తహశీల్దార్ దాసును మార్కాపురంలోని కందుల ఓబులరెడ్డి ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సల కోసం పల్నాడు జిల్లా నరసరావుపేటకు తీసుకెళ్లమని అక్కడి వైద్యులు తెలపడంతో హుటాహుటిన అంబులెన్స్ ద్వారా దాసును తరలించారు. అయితే మార్గమధ్యంలోనే ఆయన మరణించారు. గుండెపోటుకు గురైనందు వల్లే ఆయన మరణించారని వైద్యులు నిర్ధారించారు. ఆయన స్వగ్రామం పల్నాడు జిల్లాలోని వెల్దుర్తి మండలంలోని రచ్చమల్లపాడు గ్రామానికి చెందినవారు. డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై పుల్లలచెరువు తహశీల్దార్‌గా పనిచేశారు. అదే సమయంలో యర్రగొండపాలెం ఇన్‌ఛార్జిగా కూడా విధులు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో పెద్దారవీడు మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహించారు. కొంతకాలం పెద్దదోర్నాల ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా కూడా పని చేశారు. అనంతరం జరిగిన బదిలీల్లో యర్రగొండపాలెం తహశీల్దార్‌గా రావాలని ప్రయత్నం చేసినప్పటికీ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కెఆర్‌సి తహశీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు. అయితే ఆ బాధ్యతలు చేపట్టిన నెల రోజులు గడవక ముందే అర్ధవీడు తహశీల్దార్‌గా బదిలీ చేశారు. అయినప్పటికీ ప్రతిరోజూ ఆయన విధులు నిర్వహించి యర్రగొండపాలెం వచ్చి యర్రగొండపాలెంలోనే నివాసం ఉంటున్నారు. గురువారం పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలోని రచ్చమల్లపాడు ఆయన స్వగ్రామంలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి.

తహశీల్దార్ దాసు (ఫైల్)

జిల్లాలో రెండు రేవుల నుంచి

ఇసుక తవ్వకాలకు ఆమోదం..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉచిత ఇసుక విధానంలో జిల్లాలో రెండు ఇసుక రేవుల నుంచి ఇసుక తవ్వకానికి కలెక్టర్ జె.వెంకటమురళి అధికారికంగా ఆమోదం తెలిపారు. ఉచిత ఇసుక విధానంపై జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో జరిగింది. కృష్ణా నది పరివాహక ప్రాంతాలైన కొల్లూరు మండలంలోని జువ్వలపాలెం, గాజుల్లంక గ్రామాలలో ఇసుక లభ్యత ఉన్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఒక్కొక్క రేవు వద్ద 74 వేల టన్నులకు పైగా ఇసుక లభ్యత ఉన్నట్లు తెలిపారు. జీవో ఎంఎస్ నెంబర్ 40 ఆధారంగా రేవుల నుంచి ఇసుక తవ్వడానికి ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఏజెన్సీ ఎంపిక ప్రక్రియ టెండర్ దశలో ఉందన్నారు. గురువారం సాయంత్రం టెండర్ దరఖాస్తుల గడువు ముగుస్తుందని తెలిపారు. ఇసుక రేవుల వద్ద అక్రమ తవ్వకాలు

కలెక్టర్ వెంకటమురళి

నియంత్రించాలని ఆదేశించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా అరికట్టడానికి ఇద్దరు ఉప తహశీల్దార్లు, ముగ్గురు ఆర్ఐలు, పోలీసులను కలిపి కమిటీగా నియమించామన్నారు. నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. 9 చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ఉండాలన్నారు. ఇసుక కొనుగోలుపై రూపొందించిన ప్రత్యేక యాప్‌పై సచివాలయాల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఉచిత ఇసుక విధానాలు ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, మైన్స్ ఏడి రాజేష్, అనుబంధ శాఖల అధికారులు, ఆర్‌డిఓలు పాల్గొన్నారు.

చెంచుల బతుకులు మారేనా.?

- 70 శాతం మందికి పక్కాగృహాలు కరువు
- సగం పైగా గ్రామాలకు విద్యుత్, ప్రధాన రహదారులు కరువు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దశాబ్దాలు దాటినా ఆదివాసీలకు అభివృద్ధి ఫలాలు అందడం లేదు. ప్రభుత్వాలు, పాలకులు మారినా చెంచు గిరిజనుల జీవితాల్లో అభివృద్ధి కనిపించడం లేదు. ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కోసం గిరిజన సమీకృతాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రత్యేకంగా ఏర్పాటు చేసినా ఫలితం లేదు. దీంతో కనీసం ఎండావానకు రక్షణనిచ్చే పక్కా గృహం కూడా కరువైంది. సమాజంలో చెంచు గిరిజనులు ఒక భాగమే అయినా తగిన న్యాయం జరగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మైదాన ప్రాంతాల్లో ఆకాశన్నంటే భవనాలు ఎగబాకుతుంటే మరో వైపు సమీపంలోనే ఉన్న నల్లమల అటవీ ప్రాంతం ఆవాసంగా అనాధిగా చెట్ల కింద రాళ్లగుర్రపులపై పూరిపాకల్లో జీవిస్తున్నారు. క్రూర మృగాలు, విషసర్పాలు సంచరించే ప్రాంతాల్లో అడవి దోమలు, ఈగల దాడిని సహిస్తూ మూడు పూటలా స్టోరు బియ్యం, గొడ్డు కారంతో కడుపు నింపుకుంటున్న చెంచు గిరిజనుల వెతలు అన్నీఇన్నీ కావు. మండల పరిధిలో సుమారు 20 గిరిజనగూడేలు ఉన్నాయి. 30 శాతం కుటుంబాలకు మాత్రమే ఓ మాదిరి పక్కా గహాలు ఉన్నాయి. మిగిలిన 70 శాతం మందికి పూరిపాకలే దిక్కయ్యాయి. సగం గ్రామాలకు విద్యుత్తు, ప్రధాన రహదారులు లేవు. పాఠశాలలున్నా విద్య అందడం లేదు. ఉపాధి పనులు కూడా వారికి పోషణకు ఉపకరించడం లేదు. 3 నెలలు పనులు కల్పిస్తే 8 నెలలు ఊరికే ఉండాల్సి వస్తోంది. అటవీ ఫలసేకరణ కూడా సాధ్యం కావడం లేదు. అటవీ శాఖాధికారులు అడ్డగింత, మరోవైపు వర్షాభావంతో ఫలసేకరణ కష్టంగా మారింది. పోడు భూముల సాగు కూడా భారంగా మారింది. జలసిరి పథకం అమలులో లేక బోరు బావులు మంజూరు కాక వ్యవసాయం చేయలేని దుస్థితి నెలకొంది. గత టీడీపీ ప్రభుత్వంలో చాలా గూడేల్లో సిమెంటు రోడ్ల నిర్మాణాలు జరిగాయి. పండ్ల తోటల విస్తరణకు, ట్రైకార్ రుణాలు, సేద్యానికి ట్రాక్టర్లు, డ్రిప్ ఉచితంగా అందజేసి ప్రోత్సాహన్నిచ్చింది. గత వైసీపీ ప్రభుత్వంలో అన్నీ రద్దు చేసింది. స్వచ్ఛంద సంస్థ తమ్ములబైలు, చింతలలో పక్కాగహాలు నిర్మిస్తుంటే అటవీ శాఖాధికారులు అడ్డగించారు. ప్రభుత్వం, పాలకులు మిన్నకుండడంతో ఉన్న ఇళ్లు పడేసుకుని పునాదుల స్థాయిలో నిలిచిన ఇంటిలో ఉండలేక చెట్ల కింద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లలో 250 కుటుంబాలు చెంచు గిరిజనులు తలదాచుకుంటున్నారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారు.

ఓ చెంచు కుటుంబం నివసించే ఓ పూరిగుడిసె

'పొలం పిలుస్తోంది..' కార్యక్రమంలో అధికారులు

కొలుకులలో 'పొలం పిలుస్తోంది..'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని కొలుకుల, గోళ్లవిడిపి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది.. కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలిసి సాగులో ఉన్న కంది, ప్రత్తి, మిరప పంటలను సందర్శించారు. అనంతరం రైతు సేవా కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎవో రామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం రాయితీపై రైతులకు డ్రిప్ అందించనున్నట్లు తెలిపారు. పత్తి పంటకు అధిక వర్షాలు లాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడినప్పుడు సిఫార్సు చేసిన మోతాదు తో పాటుగా 1/3 వంతు మోతాదు అధికంగా నత్రజని, పోటాష్ నిచ్చే ఎరువులను పంటకు అందించాలని తెలిపారు. బెట్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు నత్రజని, పోటాష్ నిచ్చే ఎరువులను పిచికారి రూపంలో అందించాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్ మాల్యాద్రి రెడ్డి, విఏఏ షేక్ పెద్ద మస్తాన్‌వలీ, ఎంపీఈఓ పి.పార్వతి బాయ్, మార్కెట్ ప్రతినిధి అంజిబాబు, రైతులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండలంలోని ఎగువ చెర్లోపల్లి, చిలకచర్లగూడెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సాగులో ఉన్న పంటలను పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలు, ఈ-పంట ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో డిఆర్‌సి వ్యవసాయ అధికారి వివి శేషమ్మ, విఏఏ షాద్రాకబాబు, ఎన్జీవో అడిపి కరుణాకర్, రైతులు పాల్గొన్నారు.

వంటమనిషి పోస్టుల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో సహాయ వంట మనిషి పోస్టులు రెండు ఖాళీగా ఉన్నట్లు ఎంఈవో పి ఆంజనేయులు బుధవారం తెలిపారు. వీటిని అవుట్ సోర్సింగ్ విధానంలో పూర్తి చేయనున్నట్లు చెప్పారు. 18 సంవత్సరాల నుండి 42 సంవత్సరాల వయసు కలిగి స్థానికంగా నివాసం ఉంటున్న వారు అర్హులన్నారు. ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను స్థానిక ఎంఈవో కార్యాలయంలో అందజేయాలని చెప్పారు.

నివాళులర్పిస్తున్న అన్నా రాంబాబు

వైసిపి నేత ఫరూక్ మృతికి 'అన్నా' నివాళి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలోని 3వ వార్డులోని డ్రైవర్స్ కాలనీలో నివాసం ఉంటున్న వైసిపి నాయకుడు షేక్ అబ్దుల్‌ఫరూక్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు డ్రైవర్స్ కాలనీలోని అబ్దుల్ ఫరూక్ నివాసానికి వెళ్లారు. ఫరూక్ భౌతికకాయానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో 4వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఉన్నారు.

ఉప సర్పంచులకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, ఒక మహిళ, ఒక పురుష వార్డు మెంబర్లకు రెండు రోజుల నుంచి ఇస్తున్న శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. యర్రగొండపాలెంలోని మండల పరిషత్ సమావేశపు భవనంలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపిడివో బండారు శ్రీనివాసులు, ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఎస్ఎండి సలీం శిక్షణ ఇచ్చారు. మొదటిరోజు పారిశుధ్యం, గ్రామ పంచాయతీలలో వార్డు మెంబర్ల, ఉప సర్పంచుల పాత్ర, పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 83 నుండి 100, జీవోఎంఎస్ నెంబర్ 138 గురించి వివరించారు. 2వ రోజు పంచాయతీల ఆర్థిక వ్యవహారాలు, పంచాయతీల పరిధిలో లే అవుట్లు, నియమ నిబంధనలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వీటిలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్ల పాత్ర గురించి వివరించారు. ఈ ప్రభుత్వం చాలా పట్టుదలతో ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో ఏర్పరచడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనంతరం ఉప సర్పంచులకు, వార్డు మెంబర్‌లకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లు, ఉపాధి సిబ్బంది, పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సంఘం నాయకులు

ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మార్కాపురం డివిజన్ పరిధిలో పనిచేస్తున్న వర్క్‌ఛార్జ్ ఉద్యోగులకు ఆయా మండలాల పరిధిలో ఉన్న వారికి నివాస స్థలాలను మంజూరు చేయాలని ఆ సంఘం మార్కాపురం డివిజన్ అధ్యక్షుడు ఆలేటి నాగయ్య ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలులోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియాను కలిసి.. వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలేటి నాగయ్య మాట్లాడుతూ తాము నామమాత్రపు జీతాలతో కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తే పక్కా గృహాలు నిర్మించుకుంటామని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఆంజనేయులు, సుబ్బారావు, వెంకట సుబయ్య, శ్రీకర్, రంగనాయకులు పాల్గొన్నారు.


తహశీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నూతన తహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఏ.బాలకిషోర్‌ను బుధవారం యర్రగొండపాలెం ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్ల యూనియన్ నాయకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. ముఖ్యంగా రైతులు, పేద ప్రజల సమస్యల పట్ల వేగంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. 20 సంవత్సరాల నుండి ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న తమకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని తెలిపారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో యర్రగొండపాలెం నియోజకవర్గ పిటిఎల్‌యు అధ్యక్షులు గుమ్మా రాజయ్య, మండల అధ్యక్షులు నానా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ముండ్ల సురేష్ బాబు, నాయకులు బొండ్ల మురళి, షేక్ బాజీ ఉన్నారు.

పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

దేవి శరణన్న నవరాత్రుల సందర్భంగా 7వ రోజున సరస్వతీదేవి రూపంలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా విఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మల్లికార్జునరావు, సెక్రెటరీ బాచిన లక్ష్మి కుమారి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు 150మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి రాయిని ప్రమీల, వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ స్వరూపరాణి

పల్లె పండుగ జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 14నుండి 21వరకు జరిగే పల్లె పండుగను విజయవంతం చేయాలని ఎంపిడిఒ కె స్వరూపరాణి కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో రూ.30.30కోట్లతో సిమెంట్ రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. వాటితో పాటుగా 13పశువుల షెడ్లు మంజూరైనట్లు తెలిపారు. వీటికి 14న భూమి పూజ చేసి పనులు మొదలు పెట్టాలని, పండుగ వాతావరణంలో గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని కల్పించాలని, ఈ వందరోజుల పనుల కోసం యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని చెప్పారు. లేబర్ బడ్జెట్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. గృహ నిర్మాణ పనిలో 90పని దినాలు కచ్చితంగా కల్పించాలని చెప్పారు. వ్యక్తిగత ఇంకుడు గుంటలను గుర్తించి, వాటి పనులు జరిగేటట్లు చూడాలన్నారు. మండలంలో 4.16లక్షల పని దినాలు ఉపాధి కూలీలకు కల్పించాలని చెప్పారు. ఈ పని దినాలు మార్చి 31లోపు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎపిఒ సంతోషమ్మ, ఈఓఆర్డి సుమంత్ పాల్గొన్నారు.

ఆర్డీఒ రామలక్ష్మి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - రేపల్లె

ఆర్‌డిఒ రామలక్ష్మి

ఆర్డీఒగా ఎన్ రామలక్ష్మి బుదవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా పత్తికొండ ఆర్డీఒగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు సత్వర పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికతోపాటు రెవెన్యూ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల నిర్వహణలోనూ అధికారులు సమన్వయం తో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజాప్రతి నిధులతో అధికారులు సమన్వయం చేసుకుని ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సూచించారు. కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

మిరప రైతులు దుక్కిలో జాగ్రత్తలు తీసుకోవాలి

రైతులతో మాట్లాడుతున్న కారంచేడు ఎఒ కె సుధీర్‌బాబు

కార్యక్రమంలో ఇంకొల్లు ఉద్యాన అధికారి రవిప్రకాష్

ప్రజాశక్తి - కారంచేడు

పొగాకు, మిరప రైతులు దుక్కి దున్నేటప్పుడు ట్రైకోడెర్మా పశువుల ఎరువులు కలిపి వాడితే మొక్కలకు వచ్చే వ్యాధికారక సిలింద్రాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని ఎఒ కె సుధీర్ బాబు తెలిపారు. మండలంలోని దగ్గుబాడు, స్వర్ణపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు పొగాకు, మిరప మొక్కలు వేసేముందు దుక్కిలో ట్రైకోడెర్మ విరిడి 4కిలోల చొప్పున పశువుల ఎరువుతో కలపి వేసుకోవాలని సూచించారు. అవి వైరస్ మొక్కల వ్యాధికారక శిలీంధ్రాలకు వ్యతిరేకంగా జీవ నియంత్రణగా పనిచేస్తాయని తెలిపారు. శనగ విత్తనాలు 25శాతం సబ్సిడీపై అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవికుమార్న, మార్కెటింగ్, అనుబంధ శాఖల అధికారులు, విఎఎ కిషోర్, దుర్గ ప్రసాద్, బిందు మాధురి పాల్గొన్నారు.

ఇంకొల్లు : మండలంలోని గంగవరం, నాగండ్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుదవారం నిర్వహించారు. ఉద్యన వన అధికారి రవి ప్రకాష్ మాట్లాడుతూ మిరపలో తెల్ల దోమ నివారణకు పసుపు రంగు జిగురు అట్టలు, తామర పురుగు నివారణకు నీలి రంగు అట్టలు పెట్టాలని చెప్పారు. ఎఒ పి వేణుగోపాల్ మాట్లాడుతూ పొలంలో సేంద్రియ కార్బన్ తక్కువగా ఉన్నందున రైతులు విధిగా సేంద్రియ ఎరువులను వాడాలని చెప్పారు. భూమి ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. మినుము పంటలో తెల్ల దోమ నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

రేపల్లె : మండలంలోని ఆరవపల్లి, నల్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వరిపైరును అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ ఆర్ విజయబాబు మాట్లాడుతూ వరిపైరులో నల్లి ఉధృతి కనిపిస్తే ఎకరాకు 60ఎంఎల్ స్పైరోమెసిఫెన్ 240ఎసిసి(ఒబెరాన్) ద్రావణం పిచికారి చేయాలని సూచించారు. పైరులో పాముపొడ తెగులు వ్యాపిస్తే ఎకరాకు హెక్సాకోనజోల్ 600ఎంఎల్ పిచికారి చేసుకోవాలని తెలిపారు. వరి పంటలలో కలుపు యాజమాన్యం గురించి తీసుకోవల్సిన జగ్రతలు వివరించినారు. రైతులను ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానవంతులగా తయారు చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖలు పథకాలుపై అవగాహన కల్పించారు. క్షేత్ర సమస్యలుకు తక్షణ పరిష్కారం ఉంటుందని వివరించారు. ప్రకృతి వ్యవసాయం వైపు మ్నొగు చూపాలని అన్నారు. దానిలో తక్కవ పెట్టుబడిలో అధిక దిగుబడ్డ సాధించవచ్చని పేరొన్నారు. పంట నమోదు చేయించుకున్న రైతులు ఈకెవైసీ చేయించుకోవాల అన్నారు.

అద్దంకి : పొగాకు సాగు తగ్గించి అపరాలు సాగు చేసుకోవాలని ఎడిఎ కె ధనరాజ్ సూచించారు. మండలంలోని దేనువకొండ, గోపాలపురం గ్రామాల్లో బుధవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పొగాకు ఉత్పత్తుల వలన ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. సాగు తగ్గించాలని చెప్పారు. ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడం వలన ధరలు కూడా తగ్గ వచ్చని తెలిపారు. దీని ద్వారా రైతులు నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. పొగాకు బదులు ఆరు తడి పంటలైన శనగ, మొక్కజొన్న, మినుము, జొన్న పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉద్యాన అధికారి ఎస్ దీప్తి మాట్లాడుతూ బిందు, తుంపర సేద్య పరికరాలు రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ కోటేశ్వరరావు, దేనువకొండ సర్పంచ్ తుపాకుల పద్మ, విఎఎ శేషయ్య, వీరేష్, రాఘవయ్య, నరసింహారావు, యర్రా చలపతిరావు పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని కొమర్నేనివారిపాలెం, నాగులపాలెం గ్రామల్లోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రైతులతో ఎడిఎ మోహనరావు మాట్లాడారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పద్దతులు, ఎరువులు, పురుగు మందుల వాడకం, తెగుళ్ల నివారణ తదితర అంశాలు వివరించారు. యాజమాన్య పద్దతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎఒ ఎన్ మేరమ్మ, నాగుల పాలెం సర్పంచ్ దాసి సుధారాణి, వైస్ సర్పంచ్ అడ్డగడ రామకృష్ణ, మార్కెటింగ్ శాఖ నుండి చెన్నుపాటి అధిశేషు, ప్రకృతి వ్యవసాయ శాఖ నుండి జొన్నలగడ్డ లలితమ్మ, వ్యవసాయ సహాయకుడు భాగ్యరాజు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు జంపాల నందిని పాల్గొన్నారు.

రైతులతో మాట్లాఆడుతున్న అద్దంకి ఎడిఎ కె ధనరాజ్

రైతులతో మాట్లాడుతున్న రేపల్లె ఎఒ ఆర్ విజయబాబు

రైతులతో మాట్లాడుతున్న పర్చూరు ఎడిఎ మోహనరావు

సమావేశంలో పంచాయతీ సెక్రటరీ సునీత

ఆర్థిక వ్యవహారాల్లో స్పష్టత ఉండాలి

ప్రజాశక్తి- పంగులూరు

పంచాయతీ ఆర్థిక వ్యవహారాల్లో సిబ్బంది నిజాయితీతో, స్పష్టమైన అవగాహనతో ఉండాలని ఇఒఆర్‌డి కె సుమంత్ అన్నారు. పంచాయతీ ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు రెండో రోజు శిక్షణలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ సమావేశంలో చేసిన తీర్మానాలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని చెప్పారు. వాటి ఆర్థిక వ్యవహారాలను రికార్డుల్లో స్పష్టంగా ఉంచాలని అన్నారు. ఆర్థిక అక్రమాలకు పాల్పడకుండా, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో భవన నిర్మాణాలకు సంబంధించిన 300చదరపు గజాలు, లేక పది మీటర్ల ఎత్తులోపు ఉంటేనే బిల్డింగ్ ప్లాన్‌కు అనుమతులు ఇవ్వాలని చెప్పారు. దాన్ని మించితే అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అవినీతికి పాల్పడ కుండా అర్హులైన లబ్దిదారులకు అమలు చేయాలని కోరారు. అవకతవకలకు పాల్పడితే అర్హులైన వారు నష్టపోతారని చెప్పారు. పంచాయతీ ఆస్తులను కాపాడటంలో సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని రేణింగవరం పంచాయతీ సెక్రటరీ లామ్ సునీత చెప్పారు. పంచాయతీ ఆస్తులు అన్యాక్రాంతం అవుతుంటే సిబ్బంది చూస్తూ ఊరుకోకూడదని అన్నారు. పాలకవర్గ సభ్యులకు కూడా ఇందులో జోక్యం చేసుకొని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఆస్తులు కాపాడటంలో ప్రజలకు భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత లక్ష్యాలు సాధ్యం

ప్రజాశక్తి - వేటపాలెం

చదువుతోనే ఉన్నత లక్ష్యాలు సాధించడం సాధ్యమని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పత్తి ముత్తుకుమరన్ అన్నారు. దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులతో బుధవారం సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మ నక్షత్రమైన 'మూలా నక్షత్రం'కు ఈ నవరాత్రుల్లో విశేష ప్రాధాన్యత ఉందని అన్నారు. 7వ రోజున అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శ నమిచ్చారు. దేవస్థానం అర్చకులు రావూరి వెంకట కృష్ణ బాబు అత్యంత భక్తి శ్రద్ధలతో సరస్వతీ దేవి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో వైశ్య సంఘం ఉపాధ్యక్షులు పొన్నూరి రమేష్ కుమార్, కార్యదర్శి శ్రీరామ్ గోవర్ధనరావు, కోశాధికారి ఆకుల ప్రసాదరావు, వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు చుండూరి గాయత్రి, సహ అధ్యక్షురాలు ప్రత్తి పేరంటాల అమ్మడు, ఉపాధ్యక్షురాలు పొన్నూరి విజయలక్ష్మి, కార్యదర్శి అమరా సునీత, కోశాధికారి పోలిశెట్టి నాగలక్ష్మి వంశీ ప్రియ, విరూపాక్ష యువజన సంఘం అధ్యక్షులు ప్రత్తి పార్థసారథి, కార్యదర్శి ఆత్మూరి హరికృష్ణ (సుధీర్), కోశాధికారి గొల్లపూడి వినోద్ కుమార్, వైశ్య సంఘం గౌరవాధ్యక్షులు కోడూరి రామకృష్ణ, అధ్యక్షులు పద్మనాభుని వెంకట లక్ష్మీనారాయణరావు, కార్యదర్శి చుండూరి శ్రీనివాసరావు, కోశాధికారి బాపనపల్లి రూపేశ్వరరావు పాల్గొన్నారు.

అద్దంకి : శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 53వ దేవి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా 7వ రోజు 'సరస్వతి దేవి' అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తీర్థప్రసాదాలు వినియోగించారు.

సరస్వతిదేవి అలంకరణలో వాసవీ అమ్మవారు

చీరాల : పట్టణంలోని వాసవీ కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంతోపాటు దండుబాటలోని జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక అలంకరణలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

ప్రజాశక్తి
7
గురువారం 10 అక్టోబర్ 2024

పంచాయతీ పాలకవర్గానికి పాలనపై శిక్షణ

మాట్లాడుతున్న బాపట్ల ఎంపిడిఒ బాబురావు

మాట్లాడుతున్న పర్చూరు ఎంపిడిఒ ప్రద్యుమ్నకుమార్

ప్రజాశక్తి - బాపట్ల

పంచాయతీలు నిర్వహించాల్సిన ప్రాథమిక విధులైన తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యంతోపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్దిదారులకు చేరే విధంగా ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రత్యేక భూమిక నిర్వహించాలని ఎంపిడిఒ బి బాబురావు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉప సర్పంచులు, వార్డు సభ్యుల శిక్షణలో ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 21 వరకు జరగనున్న పల్లె పండుగలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి కె లావణ్య, పంచాయతీ కార్యదర్శులు, రిసోర్స్ పర్సన్స్ పల్నాటి శ్రీరాములు, బి సుధాకర్, జున్ను మరియమ్మ, కరిముల్లా, సాయి పవన్ పాల్గొన్నారు.

పర్చూరు : గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు ఎంపిడిఓ ప్రద్యుమ్న కుమార్ బుధవారం తెలిపారు. గ్రామంలోని నీటి సంరక్షణ, సాధారణ పరిపాలన, పన్నుల వసూలు, రోడ్లు, డ్రైనేజీల నిర్వహణ తదితర అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈఒఆర్డి సత్యనారాయణ పాల్గొన్నారు

భట్టిప్రోలు : పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉప సర్పంచులు పంచాయతీ విధులు, బాధ్యతలు గుర్తించాలని ఎంపీపీ డివి లలిత కుమారి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు రెండు రోజుల శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలకు ప్రభుత్వ నుండి విడుదలయ్యే నిధులు, వాటి వినియోగం అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎంపిడిఒ ఎస్‌వి రమణ మాట్లాడుతూ పంచాయతీలకు ఏ రూపంలో ఆదాయం లభిస్తుందో వివరించారు. ఆదాయ వనరులను వినియోగించే అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచులు బూర్లే రాంప్రసాద్, కర్ర జయశ్రీ, మాచర్ల హేంసుందర్రావు, అనగాని ఏడుకొండలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నగరం : పంచాయతీ నిధులు, విధులపై అవగాహన పెంచుకునే ఉద్దేశంతో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ బుధవారం నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయ పరిపాలనాధికారి శ్రీనివాసరావు ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు పంచాయతీ నిధుల సద్వినియోగం, గ్రామాభివృద్ధికి అవసరమైన విధులను వివరించారు. పంచాయతీ నిధులు గ్రామాలకు కీలక వనరులని అన్నారు. వీటిని సక్రమంగా వినియోగించడం ద్వారా గ్రామాభివృద్ధి మెరుగుపర్చవచ్చని సూచించారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, కనీస పరిపాలన విధానం, రోడ్ల నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో క్రమంగా అభివృద్ధి సాధించాలంటే అందరూ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శిక్షణలో భట్టిప్రోలు ఎంపిపి డివి లలితకుమారి

శిక్షణలో నగరం ఎఒ శ్రీనివాసరావు

వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

పునరావాసం కల్పించాలి

ప్రజాశక్తి - అద్దంకి

కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ జలాశయం ముంపు గ్రామాల్లో ఒకటైన మండలంలోని మణికేశ్వరం గ్రామ వాసులు ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా నేతృత్వంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) టివి సునీల్ కుమార్‌ను కలిశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన పలువురికి నివేశ స్థలాలకు భూసేకరణ పనులు వేగవంతం చేయాలని కోరారు. ముంపు గ్రామ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

డీఎస్సీ శిక్షణ ఇచ్చే సంస్థలు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

అధికారి రాజ్ దేబోరా

సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల సమన్వయంతో రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ విధానంలో నిర్వహిస్తున్న డీఎస్సీ శిక్షణ ఇచ్చే సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజ్ దేబోరా బుధవారం తెలిపారు. ఈ శిక్షణ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ, గిరిజన శాఖలు ఎంపిక చేసిన సంస్థ ద్వారా స్టడీ సర్కిల్స్‌లో శిక్షణ నిర్వహిస్తారని తెలిపారు. డీఎస్సీ రిక్రూట్మెంట్‌లో కనీసం 100మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొంది ఉండాలని చెప్పారు. డీఎస్సీ శిక్షణ సంస్థలను ఎం ప్యానెల్ చేసేందుకు కావలసిన వివరాలతో కూడిన ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ డాక్యుమెంట్ నెంబర్ 757795ను ఎపి ఈ ప్రొక్యూర్మట్ పోర్టల్ https// tender e.procurement.gov.inలో అప్లోడ్ చేయనున్నారు. ఆసక్తి ఉన్న శిక్షణ సంస్థలు ఇతర వివరాల కోసం ఈఓఐ డాక్యుమెంట్‌ను ఎపి ఈ ప్రొ క్యూర్ మెంట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 21లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

మద్యం దుకాణాల కోసం పోటాపోటీ టెండర్లు

ఇంకొల్లులో అత్యధికం, యద్దనపూడిలో అతితక్కువ టెండర్లు దాఖలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

పర్చూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఇంకొల్లు మండలంలో ఎక్సైజ్ శాఖ పరంగా మూడు మద్యం షాపులు నిర్వహించే అవకాశం ఉంది. వాటిలో లాటరీ పద్ధతిలో దరఖాస్తులకు అత్యధికంగా 107 రిఫండబుల్ దరఖాస్తులు వచ్చాయి. పర్చూరు ఎక్సైజ్ శాఖ సిఐ భుజంగరావు సమాచారం మేరకు ప్రస్తుతానికి మండలంలోనే అత్యధిక దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. తమ పరిధిలో 15 మద్యం దుకాణాలు ఉన్నట్లు తెలిపారు. పర్చూరులో నాలుగు దుకాణాలకు గాను 52 దరఖాస్తులు, మార్టూరులో ఆరు దుకాణాలకు 127 దరఖాస్తులు, ఇంకొల్లులో మూడు దుకాణాలకు 107 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. యద్దనపూడిలో రెండు దుకాణాలకు అత్యల్పంగా 8 దరఖాస్తులే వచ్చాయని తెలిపారు. ఇరు గ్రూపులకు చెందిన వ్యక్తులు పోటా పోటీగా ధరకాస్తులు చేసినట్లు తెలుస్తుంది.సిండికేటుగా ఏర్పడి పోటాపోటీగా షాపులకు దరఖాస్తులు వేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో గ్రూపు సిండికేట్లో 10 నుంచి 12 మంది వరకు సభ్యులు ఉన్నట్లు సమాచారం. కొన్ని సిండికేట్ గ్రూపుల్లో పార్టీలతో సంబంధం లేకుండా ఇరు పార్టీల వారు అంతర్గతంగా దుకాణాల నిర్వహణకు ఉన్నట్లు సమాచారం. ఆర్థికంగా పెట్టుబడి పెట్టగల స్తోమత ఉండే వాళ్ల పార్టీలపరంగా కాకుండా అంతర్గతంగా మేనేజ్ చేస్తూ ఉన్నట్లు చెబుతున్నారు. గత టిడిపి ప్రభుత్వంలో షాపులు నిర్వహించిన అనుభవం ఉన్నవారు ఉన్నారు. యద్దనపూడిలో సిండికేట్ కావడం వల్లనే అతి తక్కువగా దరఖాస్తులు వేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మృతి చెందిన మహిళ

మండలంలోని పాత మాగులూరు గ్రామానికి చెందిన జానావత్ లక్ష్మీబాయి (65) బుధవారం బస్టాండ్ సెంటర్ లో రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. లక్ష్మీబాయికి అనారోగ్యంగా ఉండటంతో ఆమె కుమారుడు ఆర్ఎంపీ డాక్టరైన మంత్రునాయక్, ఆమె భర్త కలసి నరసరావుపేట హాస్పిటల్‌కు వెళ్లి అక్కడ వైద్యం చేయించుకుని తిరిగి బస్సులో దిగి, రోడ్డు దాటుతుండగా నరసరావుపేట వైపు నుండి వినుకొండ వైపు వెలుతున్న కారు ఢీకొంది. దీంతో లక్ష్మీబాయి రోడ్డుమీద పడిపోయి తల పగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. లక్ష్మీబాయికి భర్త నలుగురు పిల్లలు ఉన్నారు. ప్రమాదంతో పాత మాగులూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

గుడ్డ సంచులు ఆవిష్కరిస్తున్న కమిషనర్ అబ్దుల్ రషీద్

గుడ్డ సంచులను వాడాలి

ప్రజాశక్తి - చీరాల

ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి ప్రమాదకరమని మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ అన్నారు. బజారు కెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ గుడ్డతో చేసిన సంచులను తీసుకెళ్లాలని అన్నారు. చీరాల నేతాజీ సేవా సమితి ప్రతినిధులు నూతన కమిషనర్ ఎంఎం కొండయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్‌జిసి కోఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి సహకారంతో తయారు చేసిన చేతి సంచులను ప్రదర్శించారు. 100గుడ్డ సంచులను అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు విడనాడి గుడ్డ సంచుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. సమితి ప్రతినిధులు చుండూరి కృష్ణ మూర్తి, కనపర్తి రామారావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ పాల్గొన్నారు.

నర్సరీలో విద్యార్థులతో డీఈఓ నారాయణరావు

పాఠశాలల్లో వృత్తి విద్యా కోర్సులు

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లాలో ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వృత్తి విద్యా బోధన నిర్వహిస్తున్నట్లు డిఇఒ నారాయణరావు తెలిపారు. నందిరాజుతోటలో హరిత పల్లవం గార్డెన్స్ లో యాజలి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు మొక్కల సర్సరీ నిర్వహణ వంటి ఎన్నో అంశాలు పట్ల విద్యార్థులకు ట్రైనర్ పి లక్ష్మి శిక్షణను ఇచ్చారు. సందర్భంగా గార్డెన్స్‌కు వచ్చిన డిఇఒ నారాయణరావు మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన 31 పాఠశాలల్లో ఒకటి, రెండు చొప్పున 10 రకాల వృత్తివిద్యా కోర్సులు జరుగు తున్నాయని అన్నారు. వృత్తివిద్యా కోర్సుల్లోని విద్యార్థులకు 10వ తరగతి మాదిరిగానే సర్టిఫికెట్ ద్వారా వివిధ రకాల ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు నర్సరీ నిర్వాహకులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న జిలాని

పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో పబ్లిక్ టాయిలెట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. పబ్లిక్ టాయిలెట్లు లేక రోడ్లపై మూత్ర విసర్జ న చేస్తున్నారని అన్నారు. రైల్వే స్టేషన్ వద్ద, గర్ల్స్ హైస్కూల్ రోడ్డు, బస్టాండులో ఆవరణలో నిర్మాణం చేసినప్పటికీ నిర్వహణ లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలో పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేసి సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఆల్తాఫ్, బుజ్జి, గబ్బార్, ఇబ్రహీం, ఖాదర్ పాల్గొన్నారు.

త్వరలో మహిళలకు ఉచిత ప్రయాణం

4 స్టార్ లైన్ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని త్వరలో అమలు చేస్తుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఒంగోలు ఆర్టీసి బస్టాండ్‌లో 4 స్టార్‌లైన్ ఏసి బస్సులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఒక్క కొత్త బస్సు కొన్న పాపాన పోలేదన్నారు. ఆర్టీసి బస్టాండ్‌ను వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని, ప్రయాణీకులకు సౌకర్యాలను అందించటాన్ని మరచిపోయారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎపిఎస్ ఆర్టీసిలో కొత్త బస్సులను కొనుగోలు చేసి ప్రయాణీకులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నారు. ఆర్టీసి ప్రకాశం రీజియన్‌కు ఇప్పటి వరకు 108 కొత్త బస్సులను కేటాయించారని, ఇందులో 22 బస్సులను ఒంగోలు డిపోకు వచ్చాయన్నారు. ఆర్టీసి అందిస్తున్న సేవలను ప్రయాణీకులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత ప్రయాణం అతి త్వరలో అమలు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఆర్టీసి ఆర్‌ఎం బి.సుధాకర్, ఒంగోలు డిపో మేనేజర్ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు టివి శ్రీరామమూర్తి, బండారు మదన్, బేతంశెట్టి హరి పాల్గొన్నారు.

బస్సును ప్రారంభిస్తున్న దామచర్ల

'పల్లె పండుగ'ను జయప్రదం చేయండి..

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను బాపట్ల జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పంచాయితీ వారోత్సవాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వారోత్సవాలను ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించాలన్నారు. గ్రామాలలో చేపట్టే అభివద్ధి కార్యక్రమాలన్నింటినీ పండుగ వాతావరణంలో ప్రారంభించాలని కలెక్టర్ చెప్పారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గ్రామాలలో చేపట్టే అభివద్ధి కార్యక్రమాలపై సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులను విధిగా ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీలలో చేపట్టే పనులకు అధికారికంగా ఆమోదం లభించిందన్నారు. ఈ నేపథ్యంలో భూమి పూజ చేసే కార్యక్రమాల ఫోటోలను తప్పనిసరిగా పోర్టల్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో జయప్రదం చేయాలన్నారు. గ్రౌండింగ్ చేసిన పనులన్నీ జియోట్యాగ్ చేయాలన్నారు.

ఉపాధి హామీ పథకం నిధుల అనుసంధానంతో చేపట్టే పనులు గ్రామాలకు స్థిరాస్తిగా నిలిచిపోతాయని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. పంచాయతీశాఖ ద్వారా రూ 76.66 కోట్ల నిధులతో 670 పనులు చేస్తున్నారన్నారు. ఆ పనులకు అధికారికంగా అనుమతులు లభించడంతో ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేశామన్నారు. పంచాయతీలోని సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు వస్తాయన్నారు. ఉపాధి హామీ పథకం కింద మరో 564 పనులు మంజూరు కాగా రూ 11.91 కోట్ల నిధులతో పనులు చేపడుతున్నామన్నారు. తాజాగా మరో 130 పనులకు అధికారికంగా ఆమోదం తెలిపినట్లు వివరించారు. చేపడుతున్న అభివద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. వీక్షణ సమావేశంలో డిపిఓ ప్రభాకర్, డ్వామా పిడి విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ హారే రామకష్ణ, డిఎల్‌డివో సువార్త, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

రహదారి పనుల నివేదిక

సమగ్రంగా రూపొందించండి

అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బుగ్గ - కైప - గిద్దలూరు సెక్షన్ ఎన్‌హెచ్ 544 డి రహదారి విస్తరణ పనులకు సంబంధించిన ప్రాజెక్ట్ నివేదికను సమగ్రంగా రూపొందించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ ఎన్‌హెచ్‌ఏఐ ఆర్ అండ్ బి, ఆర్‌డబ్ల్యుఎస్, వ్యవసాయ, కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులతో సమావేశమై ప్రాజెక్ట్ నివేదికపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్‌పై వివరించారు. ఈ ప్రాజెక్ కు సంబంధించి ప్రకాశం జిల్లా పరిధిలో 24.028 కిలోమీటర్లు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుగ్గ - కైప - గిద్దలూరు సెక్షన్ ఎన్‌హెచ్ 544 డి రోడ్డు విస్తరణ పనుల ప్రాజెక్ట్ కు సంబంధించి సంబంధిత అధికారులు సంయుక్త పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత నేషనల్ హైవే అథారిటి ఆఫ్ ఇండియా పీడీ పద్మ, ఆర్ అండ్ బి ఎస్ఈ దేవానందం, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాగుంట పార్వతమ్మకు ఘన నివాళి

నివాళులర్పించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు మాగుంట పార్వతమ్మకు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా ఘనంగా నివాళులర్పించారు. మాగుంట పార్వతమ్మ దశదిన కర్మ సందర్భంగా నెల్లూరు సరస్వతీ నగర్‌లోని మాగుంట నివాసంలో మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి నివాళులర్పించారు. మాగుంట కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, ఎపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. మాగుంట పార్వతమ్మకు నివాళులు అర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ టిడ్కో ఛైర్మన్, నెల్లూరు జిల్లా జనసేన నాయకులు వేములపాటి అజయ్ కుమార్, టిడిపి జిల్లా నాయకులు, ఒంగోలు మాజీ మున్సిపల్ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్, కందుకూరు మాజీ శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి, చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, టిడిపి నాయకులు టివి శ్రీరామమూర్తి, బండారు మదన్, మిరియాల కృష్ణ మూర్తి, కుప్పా రంగ నాయకులు, తాతా ప్రసాద్, అయినాబత్తిన ఘనశ్యామ్, బెల్లం సత్యనారాయణ, పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ కండే శ్రీనివాసులు, కెవిపిఎస్ రత్నరాజు, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం సిండికేట్ మెంబర్ కె.అనీలాకుమారి, మహిళా నాయకులు టి.అరుణ, నాళం నరసమ్మ, రాయపాటి సీతమ్మ, జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన నాయకులు పార్వతమ్మకు ఘననివాళు లర్పించారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, మాగుంట కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

పార్వతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దామచర్ల జనార్ధన్

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

మిరప పొలాలు పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలు రైతులకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం ఆమె పేర్నమిట్టలో పర్యటించి స్థానిక మిరప పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ-పంట నమోదు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులందరూ ఈ-పంట నమోదు చేసుకునేలా చూస్తున్నామన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో మొత్తం రెండు లక్షలా రెండు వేల హెక్టార్లకుగాను లక్షా అరవై తొమ్మిది వేల హెక్టార్లలో సాగు అయినట్లు కలెక్టర్‌కు వివరించారు. సాగుచేస్తున్న రైతులలో 99 శాతం మంది ఈ పంట నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. రైతుల ఈ- కె.వై.సి. వివరాలను ఈ నెల 10వ తేదీకి పూర్తి చేస్తామని తెలిపారు. రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను రాయితీపై అందిస్తున్నట్లు ఆయన వివరించారు. రైతులతోనూ కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. తమకు నీటి సమస్య ఉందని, కాలువల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరును రైతులు కోరగా, ఆమె సానుకూలంగా స్పందించారు. రైతులందరూ తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేయించుకోవాలని ఆమె సూచించారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు రైతులకు దక్కుతాయన్నారు. అనంతరం నియోజకవర్గస్థాయి వ్యవసాయ పరీక్షా కేంద్రాన్ని ఆమె సందర్శించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ ఏడి రమేష్ బాబు, సంతనూతలపాడు తహసీల్దార్ ఆదిలక్ష్మి, వ్యవసాయ అధికారి పావని, ఉద్యాన అధికారి

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

కనీస పెన్షన్ రూ.9 వేలివ్వాలి

- రైల్వేలో 50 శాతం రాయితీ పునరుద్ధరించాలి

- కలెక్టరేట్ వద్ద ఎపిఆర్‌పిఏ ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఈపిఎస్-95 పెన్షన్‌దారులకు కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఈపిఎస్-95 పెన్షనర్ల ఆలిండియా కమిటీ ఏపిఆర్‌పిఏ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. కార్యక్రమానికి ఎపిఆర్‌పిఏ జిల్లా అధ్యక్షులు జి.శేషయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఏవి పుల్లారావు మాట్లాడుతూ ఈపిఎస్ 95 పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 9 వేలు, డిఎ ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, అందుకు అనుగుణంగా పెన్షన్ పెరగలేదన్నారు. సీనియర్ సిటిజన్లకు రైల్వేలో 50 శాతం రాయితీని పునర్ధరించాలని కోరారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.శేషయ్య మాట్లాడుతూ పెన్షన్‌దారులకు ఇవ్వాల్సిన పిఆర్‌సి డిఆర్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. 8వ పిఆర్‌సి కమిషన్‌ను ఏర్పాటు చేసి మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ రాంబాబు మాట్లాడుతూ ఈపిఎస్ 95 పెన్షన్ దారులందరికీ హయ్యర్ పెన్షన్ ఆప్షన్‌ను అమలు చేయాలని, 2014 సెప్టెంబర్ 1 తరువాత రిటైర్డ్ అయిన వారికి హైయర్ పెన్షన్ చివరి 60 నెలల ప్రకారంగా చెల్లించాలన్నారు. యూనియన్ గౌరవ సలహాదారులు ఎం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న జిపిఎఫ్ పెన్షన్ దారులందరిని తగ్గించి ఈపిఎస్ 95 పెన్షన్‌లో తీసుకుని రావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. అంగన్‌వాడీ, ఆశ, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. యూనియన్ ట్రెజరీ గౌరవాధ్యక్షులు టివి సుబ్బారావు మాట్లాడుతూ మెడికల్ రీయంబర్స్‌మెంట్ పరిమితిని రెండు నుండి 5 లక్షల వరకు, 2024 సంవత్సరం జనవరి , జూలై ఈపీఎస్ పెన్షనర్లకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలన్నారు. ధర్నాలో గౌరవాధ్యక్షులు పి పేరయ్య, ఉపాధ్యక్షులు ఎస్ రాబిన్ రవికుమార్ ప్రసంగించారు. ధర్నా కార్యక్రమంలో జి నర్సయ్య, ఎస్‌వి శ్రీనివాస రావు, డి శ్రీనివాసులు, ఏ సంపత్ కుమారి, అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు

ధర్నా చేస్తున్న పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు